


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 518 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 10- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎలా అంటే..

హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికను అధిష్టానం ఫోన్ ద్వారానే కసరత్తు చేస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఢిల్లీ నుంచి ఫోన్‌లో రాష్ట్ర నేతలతో సమాలోచనలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకోనుంది.



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ పేరు పరిశీలన..




హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా (%మీాజ ఝుఅసఱఅన్ఘ్వ%) ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ పేరును మాజీ సీఎం కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఈ రోజు సాయంత్రానికి అభ్యర్థిని కేసీఆర్ ఖరారు చేయున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తోపాటు రేసులో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే గత ప్రభుత్వం నివాళులు కూడా అర్పించలేదు తెలంగాణ సీఎం

ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన పదవిని సైతం త్యాగం చేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. అఖిలభారత పద్మశాలి మహాసభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం కనీసం నివాళులు కూడా అర్పించకపోవడాన్ని పద్మశాలి సమాజం మరిచిపోలేదని రేవంత్ వ్యాఖ్యానించారు తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అని సీఎం రేవంత్ గుర్తు చేశారు.






## కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చింది.. కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

హైదరాబాద్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు.

## టన్నెల్ లో మృత దేహాలను గుర్తించిన జాగిలాలు



అమ్రాబాద్ : శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్ కూలిన ఘటనలో చిక్కుకుపోయిన వారి మృతదేహాలను కేరళ నుంచి తెప్పించిన జాగిలాలు గుర్తించాయి.సొరంగం కూలడంతో అందులో పేరుకుపోయిన మట్టిని జాగ్రత్తగా తొలగిస్తున్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్ శాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలియజేశారు. ఆదివారం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ అమలు చేస్తామని అయితే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ప్రజలతో మమేకమై పనిచేస్తామని, సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



## మహిళా సాధికారతలో ఏఐ పాత్ర.. మంత్రి రాసిన ఆర్టికల్ షేర్ చేసిన ప్రధాని మోదీ..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పలు దేశాలు ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నాయి. మనదేశంలో కూడా మహిళా సాధికారతను వర్ణిస్తూ ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు నిర్వహించాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పలు కార్యక్రమాల్లో పాల్గొన్ని మహిళా శక్తి గురించి మాట్లాడారు.

## 11న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ



హైదరాబాద్, : బీఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన, తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడం తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే.

అక్షర విజేత

10 సోమవారం మార్చి, 2025

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఎలా అంటే..



హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికను అధిష్టానం ఫోన్ ద్వారానే కసరత్తు చేస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఢిల్లీ నుంచి ఫోన్‌లో రాష్ట్ర నేతలతో సమాలోచనలు చేయనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో విడివిడిగా మాట్లాడి అభిప్రాయాలను తెలుసుకోనుంది.

**అరసవెల్లి సూర్యనారాయణ స్వామి భక్తులకు తీవ్ర నిరాశ**

రాష్ట్ర కాంగ్రెస్ ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసు వేణుగోపాల్ ఆ తర్వాత, అంతిమంగా అభ్యర్థుల పేర్లతో కూడిన జాబితాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేకు కేసీ వేణుగోపాల్ పంపనున్నారు. అనంతరం ఏఐసీసీ అధికారికంగా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ప్రకటించనుంది. కాగా సోమవారంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ ప్రక్రియ ముగియనుంది.

**సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దు..**

కాగా చివరి నిమిషంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దయింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో అందుబాటులో లేకపోవడంతో సీఎంతో సహా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తమ పర్యటనను రద్దు చేసుకున్నారు. కేసీ వేణుగోపాల్ తో మాట్లాడి తిరిగి వారంతా సోమవారం ఢిల్లీకి వెళ్లనున్నట్లుగా తెలుస్తోంది. అదే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ వారితో పాటు హస్తినకు వెళ్లనున్నారు. అక్కడ ఏఐసీసీ పెద్దలతో భేటీ అయి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేయనున్నారు.అదే విధంగా కేబినెట్ విస్తరణతో పాటు పార్టీలో కీలక పదవులపై నిర్ణయం తీసుకోనున్నారు.

## మహిళా సాధికారతలో ఏఐ పాత్ర.. మంత్రి రాసిన ఆర్టికల్ షేర్ చేసిన ప్రధాని మోదీ..



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పలు దేశాలు ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నాయి. మనదేశంలో కూడా మహిళా సాధికారతను వర్ణిస్తూ ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు నిర్వహించాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పలు కార్యక్రమాల్లో పాల్గొన్ని మహిళా శక్తి గురించి మాట్లాడారు. తాజాగా కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్ రాసిన ఓ ఆర్టికల్‌ను తన ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేశారు. మహిళ సాధికారతలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర గురించి ఆవిష్కరిస్తూ సావిత్రి ఠాకూర్ రాసిన ఓ వ్యాసం ఓ దినపత్రికలో ప్రచురితమైంది.ఆ పత్రిక క్లిప్‌ను ప్రధాని మోదీ ఆఫీస్ ట్విటర్‌లో పోస్ట్ చేసింది. మన మాతృమూర్తులు, సోదరీమణులు, కూతుళ్లను మరింత శక్తివంతంగా మార్చడంలో, వారికి మరిన్ని అవకాశాలు కల్పించడంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్ పేర్కొన్నారు. నారీ శక్తికి అంకితం ఇస్తూ ఆమె రాసిన ఈ వ్యాసాన్ని చదవండి అంటూ పీఎమ్ఓ ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఆ వ్యాసం చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది.కాగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టిన సంగతి తెలిసిందే. తన సోషల్ మీడియా ఖాతాలన్నింటినీ మెయిటేన్ చేసే వారంతా మహిళలే అంటూ మోదీ తెలిపారు. అలాగే గుజరాత్‌లో ప్రధాని హాజరైన ఓ సభకు భద్రత మొత్తాన్ని మహిళా పోలీసులే పర్యవేక్షించారు. 2,400 మహిళా పోలీసులు ప్రధాని భద్రతను పర్యవేక్షించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే గత ప్రభుత్వం నివాళులు కూడా అర్పించలేదు: తెలంగాణ సీఎం

ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన పదవిని సైతం త్యాగం చేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. అఖిలభారత పద్మశాలి మహాసభకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం కనీసం నివాళులు కూడా అర్పించకపోవడాన్ని పద్మశాలి సమాజం మరిచిపోలేదని రేవంత్ వ్యాఖ్యానించారు తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర అని సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఆలే నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే, ధృతరాష్ట్ర కౌగిలితో కేసీఆర్ ఆయణ్ని ఖతం చేశారని విమర్శించారు. కేంద్రంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని ఏర్పాటు చేసి, దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామని అన్నారు. అలాగే ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ఈ వేదికగా ప్రకటించారు. ఆ బాధ్యతను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు అప్పగించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ. 600 కోట్ల విలువైన కోటి 30 లక్షల చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇచ్చి చేనేతను ఆదుకుంటున్నామని చెప్పారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించి బలహీనవర్గాల లెక్క తేల్చామని, ఇది ఇష్టం లేని వారు లెక్కలు తప్పని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బలహీన వర్గాల హక్కులను కాలరాసి వారి గొంతులను నులిమేసే కుట్ర జరుగుతోందని చెప్పారు. కేసీఆర్ లెక్కలో ఉన్నత కులాలు 21 శాతం అయితే, తమ లెక్కలో ఉన్నత కులాలు 15.28 శాతం మాత్రమే అని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోందని హెచ్చరించారు. కోటి రూపాయలతో షోలాపూర్‌లో పద్మశాలీ ఆత్మగౌరవాన్ని



నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తామని, ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం పద్మశాలీలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఘట్కేసర్ మండల 108 అంబులెన్స్ వాహనాల్ని పరిశీలించిన జీవీకే అధికారులు ప్రోగ్రాం మేనేజర్ జాన్ సాహిత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విజయేందర్‌లి



**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం 108 అంబులెన్స్ వాహనానికి జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీస్ అధికారులు ప్రోగ్రాం మేనేజర్ జాన్ సాహిత్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ విజయేందర్ పరిశీలించారు. ఘట్కేసర్ 108 సర్వీస్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ 108 సిబ్బంది పైలెట్ సభావాద్ నాయక్, ఇ.ఎం.టి రమేష్ నాయక్, రాజు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జనగామ జిల్లాగా ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలి



**అక్షర విజేత:రఘునాథపల్లి:**

ఈ నెల 21 వతేదిన ఉదయం 10 గంటలకు జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద సర్వాయి పాపన్న జనగామ జిల్లా సాధన కోసం రఘునాథ పల్లి మండల కేంద్రంలో సన్నాహక3 సదస్సు ఏర్పాటు కోసం మాజీ యంపిపి ఎర్రోల్ల కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్ధానం మేరకు జనగామ జిల్లా కు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేయలని జనగామ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఒక్క రోజు దీక్ష కోసం సన్నహక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నీ వర్గాల ప్రజలు కులమతలకతీంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని మురహరి గౌడ్ కొప్పుల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్ శాంతి భద్రతల పరిరక్షణ తమ ధ్యేయమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలియజేశారు. ఆదివారం సిపిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ అమలు చేస్తామని అయితే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ప్రజలతో మమేకమై పనిచేస్తామని, సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా పై పూర్తి నిఘా ఉంటుందన్నారు. బాధ్యతలు స్వీకరించిన సీపీకి కమిషనర్ పరిధిలోని పోలీసు అధికారులు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 11న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మాజీ సీఎం కేసీఆర్ భేటీ

హైదరాబాద్, : బీఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ (మంగళవారం) మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అధ్యక్షతన, తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నాటి నుంచి కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడం తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. గత బడ్జెట్ ప్రవేశ పెట్టిన రోజు అసెంబ్లీకి హాజరైన కేసీఆర్ ఆ తర్వాత మళ్లీ హాజరుకాలేదు.

**హైదరాబాద్ కు కేసీఆర్..**

అయితే.. ఈ బడ్జెట్ సమావేశాలకు మాత్రం ఆయన హాజరుకావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ నేతలకు సమాచారం ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. పార్టీ శాసనసభ పక్ష సమావేశాన్ని హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు ప్రకటన రావడంతో కేసీఆర్ అసెంబ్లీకి రావడం ఖాయమైనట్లు అర్థం అవుతోంది.ఒక వేళ కేసీఆర్ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకపోతే ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లోనే శాసనసభా పక్ష సమావేశం జరిగేదని పార్టీ నేతలు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకే కేసీఆర్ హైదరాబాద్ వస్తున్నారని.. అందుకే ఇక్కడే పార్టీ ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు వివరిస్తున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## టన్నెల్ లో మృత దేహాలను గుర్తించిన జాగిలాలు

అమ్రాబాద్ : శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్ కూలిన ఘటనలో చిక్కుకుపోయిన వారి మృతదేహాలను కేరళ నుంచి తెప్పించిన జాగిలాలు గుర్తించాయి.సొరంగం కూలడంతో అందులో పేరుకుపోయిన మట్టిని జాగ్రత్తగా తొలగిస్తున్నారు. ఈ క్రమంలో గల్లంతైన వారిని గుర్తించడంలో కొంత పురోగతి కనిపించింది. ప్రమాదం జరిగిన 100 మీటర్ల దూరంలోని డీ-2 పాయింట్లో గల్లంతైన వారి ఆనవాళ్లను జాగిలాలు గుర్తించినట్టు సమాచారం. . మరి కొందరిని నేటి సాయంత్రానికి గుర్తించే అవకాశం ఉంది.ఐదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత ఇటీవల ఎస్ఎల్బీసీ సొరంగం పనులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 22న ఉదయం పనులు జరుగుతుండగా టన్నెల్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ క్రమంలో టన్నెల్ బోరింగ్ యంత్రానికి ఇటువైపున ఉన్న 42 మంది కార్మికులు ప్రాణాలతో బయటపడగా, అటువైపున చిక్కుకుపోయిన 8 మంది జాడ గల్లంతైంది. వారిని రక్షించేందుకు అప్పటి నుంచి సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రోజులు గడుస్తుండటంతో లోపల చిక్కుకుపోయిన వారు మరణించి ఉంటారని భావిస్తున్నారు.

## కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చింది.. కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

హైదరాబాద్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఫోన్లు చేసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాచారం ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తూతూ మంత్రంగా చెప్పారని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదే పదే ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ఏ ఏ ప్రాజెక్టులు తెలంగాణకు కావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను అడిగారో ఎంపీ బలరాం నాయక్ వివరించారు.తెలంగాణ అభివృద్ధి కోసం నిన్నటి సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు రాలేదని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని.. కలిసి డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నుంచి ఎవరో ఒక్కరూ నిన్న జరిగిన ఎంపీల సమావేశానికి వస్తారని అనుకున్నామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నేతలకు ప్రజల సమస్యలు పట్టవని అన్నారు. కాంగ్రెస్ మీద కుట్రలు చేయడం తప్ప ఆ రెండు పార్టీల నేతలకు వేరే పని లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ బలరాం నాయక్ ఫైర్ అయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి మీద బీజేపీ నేతలు నిందలు వేస్తున్నారని ఎంపీ బలరాం నాయక్ మండిపడ్డారు. ప్రజా భవన్‌లో సమావేశం పెడితే.. అధికారులు కూడా వస్తారని చెప్పారు. ప్రజా భవన్ అందరిదీ ఏ పార్టీ ఎంపీలు అయిన రావచ్చని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడితే కొత్త అప్పులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని ఆగ్రహించారు. తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటికి కూడా వెళ్లి చర్చిస్తాం.. గతంలో కూడా వెళ్లామని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చింది ఎంత.. తెలంగాణకు ఇచ్చింది ఎంత... బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని ఎంపీ బలరాం నాయక్ సవాల్ విసిరారు. తెలంగాణకు కరెంట్ ఇచ్చే సీలేరు ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి కడుతున్న టాక్స్ ఎంత.. కేంద్రం తెలంగాణకు ఇస్తుంది ఎంత అని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ పేరు పరిశీలన..

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా (%మీాజ ఝఅఒఅఝవ%) ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ పేరును మాజీ సీఎం కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ఈ రోజు సాయంత్రానికి అభ్యర్థిని కేసీఆర్ ఖరారు చేయున్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తోపాటు రేసులో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు. ఇక బీసీ కోటాలో జోగు రామన్న , బూడిద బిక్షమయ్య గౌడ్ , దాసోజు శ్రావణ్ ఉన్నారు. సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు.

**అస్వస్థతకు గురైన ఉపరాష్ట్రపతి**

గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీకి దూరంగా ఉన్న బీఆర్ఎస్... ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ రెండు స్థానాలకు పోటీ చేయనుంది. ఈ విషయంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అభ్యర్థులను ఈరోజు సాయంత్రం కేసీఆర్ ఖారారు చేస్తారు. రేపు నామినేషన్ దాఖలు చేస్తారు. వాస్తవానికి ఎమ్మెల్యేల బలాబలాలను బట్టి చూస్తే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ ఒక్క స్థానాన్ని మాత్రమే గెలుచుకునే అవకాశం ఉంది. అయినా కూడా ఇద్దరిని నిలబెట్టాలని పార్టీ అధినేత వ్యూహాత్మకంగా నిర్ణయించారు.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలనూ కలుపుకుంటే బీఆర్ఎస్‌కు అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 38 వరకు ఉంది.ఇప్పుడు ఫిరాయింపు ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తారా.. లేక బీఆర్ఎస్‌కు ఓటు వేస్తారా.. అన్న విషయంలో రాజకీయ వర్గాలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో వారు తీసుకునే నిర్ణయంపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో కేసీర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు స్థానాలలో అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# మహిళలు హక్కుల రక్షణ కోసం పోరాడాలి

**-గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్**



**అక్షరవిజేత మహబూబాబాద్**

జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుగులోత్ కిషన్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళల కోసం మహిళా దినోత్సవం ప్రకటించి115 సంవత్సరాలు అవుతున్న రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు,పథకాలు ఉన్న అవి నేటికీ అమలుకి నోచుకోవట్లేదు.మహిళాల మీద అత్యాచారాలు,అసమానతలు,దౌర్జన్యాలు,మహిళాలు అంటే వివక్షత ఇంకా నేటికీ కొనసాగుతుంది.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని విద్యా పరంగా అభివృద్ధి పదంలో కొనసాగాలని గొప్పగా ఎదగాలి అని,ఎదిగి తమ హక్కుల కోసం దోపిడీ వివక్షత లేని,అసమానతలు లేని సమాజం కోసం పోరాటం లో ముందుకు సాగాలని మహిళలకు మగవారితో సమానంగా గౌరవం కోసం పోరాటం చేయాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ప్రథం ఎడ్యుకేషన్ పౌండేషన్ సమనవ్య కర్త భూక్యా స్రవంతి,కుసుమ వసంత సారథ్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా లకు,బాలబాలికలకు పాటలు,నృత్య పోటీలు వివిధ సంస్కృత కార్యక్రమం నిర్వహించి పాల్గొన్న వారికి కిషన్ నాయక్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ శాఖలలో ఉద్యోగిని లు గుండు సులోచన అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బానోత్ పున్నమి,ప్రతుషా,భూక్యా జ్యోతి,భారతి,సావిత్రి,లకావత్ విజయ,బాలబాలికలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**-రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు డిమాండ్ అన్నారు. ఆదివారం హుజుర్ నగర్ టౌన్ హాల్లో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సమావేశానికి ముఖ్య అధితిగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్లకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గతంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించి అసోసియేషన్ సభ్యులను

సన్మానించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి యాదవ్, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి, విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శులు నాగేంద్రబాబు, సునీత, వీరబాబు, కోటేశ్వరరావు అసోసియేషన్ సభ్యులు సరిత, కరుణ, పద్మావతి,నవీన్, వెంకటేశ్వర్లు, రాధిక, కోటేశ్వరి, షబానా, కృష్ణ, భవాని, ప్రశాంతి, హేమలత,శిరీష, నాగ వీర, దివ్య, రుకాసన, ఉమామహేశ్వరి, రమణ, శృతి, నాగలక్ష్మి, నవీన్ కుమార్. సోనియా, పుష్ప, వరలక్ష్మి, రాహుల్, వినోద, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమాల ద్వారానే భారత ప్రజలకు విముక్తి.

**-కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ స్పూర్తితో ఉద్యమిద్దాం.**

**-కొత్తపల్లి శివ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విప్లవోద్యమమే సరైన మార్గమని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ తెలిపారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో తలెత్తిన అతివాద, మితవాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ ప్రజలందరినీ ప్రజాపంథా మార్గంలో నడిపించిన మహోన్నత విప్లవద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు.53 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించారని గుర్తు చేశారు. ఏజెన్సీ ఆదివాసి గిరిజన దళిత పేద వర్గాలకు లక్షలాది ఎకరాల పోడు భూములు పంచడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. దేశంలోని పాలకవర్గాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని,ప్రజల అవసరాలు, సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. దేశ ప్రజలంతా కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ పోరాటస్ఫూర్తితో దేశానికి ప్రమాదకరంగా మారిన బిజెపి ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ ఫాసిస్టు విధానాలను ప్రజలంతా సంఘటితంగా ప్రతిఘటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు డి.స్వరూప,సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, బహుజన మహాసభ నాయకులు వెంకట్ యాదవ్,రాయిల రవి కుమార్, కట్ట రమేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే గ్రూప్ 1, 2, 3 ఫలితాలను విడుదల చేయాలి





**- పేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు చేపట్టిన నాయకులు**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లస్ జే జానీ**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలతో పాటు అన్ని రకాల ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుధల చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్దస్ జానీ(జే) దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడంతో పాటు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండా రిజర్వేషన్లు కేటాయించకుండా ఉద్యోగ నియామక ఫలితాలను విడుదల చేయడంతో మాదిగ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల చేయాలని అప్పటివరకు ఫలితాల విడుదలను నిలుపుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాతకుల రాజయ్య, బోడ శ్రీరాములు, చింత వినయ్ బాబు తదితరులు ఉన్నారు.

# యువత లక్ష్యసాధనగా నిరంతర కృషి చేస్తే విజయం వరిస్తుంది.





**-ఆదిభట్ల క్రికెట్ టోర్నమెంట్ ఏ పి ఎల్ సీజన్ -8 ముగింపు ఉత్సవాలలో పల్లె గోపాల్ గౌడ్.**

**-మొదటి బహుమతి 46 వేల రూపాయలు, రెండో బహుమతి 28 వేల రూపాయలు.**

**అక్షర విజేత, ఇఇరాహింపట్నం :-**



యువత లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన దిశగా నిరంతరం కృషి చేస్తే అనుకున్నది సాధిస్తారని పల్లె గోపాల్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీలో పల్లె గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సుదర్శన్ గౌడ్ జ్ఞాపకార్థం ఆదిభట్ల క్రికెట్ టోర్నమెంట్ ఏపిఎల్ -8 నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిబట్ల మున్సిపాల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మ్యాచ్ లో విన్నర్ గా మహాత్మ టీం 46 వేల రూపాయల బహుమతి, రన్నర్ గా గుజరాత్ టైటిల్స్ (యువ చైతన్య యూత్) 28 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ యువత చెడు మార్గాలలో ప్రయాణించకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన కొరకు కృషి చేయాలి. నేను ఆటో డ్రైవర్ స్థాయి నుండి ఇక్కడ వరకు వచ్చానంటే నేను పెద్దగా చదువుకోకపోయినా నాకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధన దిశగా పనిచేశాను కాబట్టే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నాను. యువత చెడు మార్గంలో వెళ్లకుండా మంచి పనిలో నిమగ్నమై ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అన్నారు. ఆదిభట్ల గ్రామం నుండి ఒక ఐఏఎస్ కానీ ఐపీఎస్ కానీ ఉండాల అనేది నా లక్ష్యం ఈ దిశగా ఎవరైనా చదవడానికి ముందుకు వస్తే వారి చదువుకు అయ్యే ఖర్చు భరించడానికి మేము సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మాజీ వైస్ చైర్మన్ కోరే కళమ్మ జంగయ్య, పాండురంగారెడ్డి, బండ రాజు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొలిక్కి వచ్చిన శివాయిగూడెం కొత్త కాలనీ ఇళ్ల స్థలాల సమస్య





**-పరిష్కారానికి చొరవ చూపిన ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఖమ్మం ఎసిపి రమణమూర్తి**

**- పోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారం - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్.**

**అక్షర విజేత ఖమ్మం రూరల్ :**



పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుల శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ లు అన్నారు. ఆదివారం శివాయిగూడెం ఇళ్ల స్థల సమస్య పైన ఖమ్మం ఆర్టీవో కార్యాలయంలో జాయింట్ చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో గత కొంతకాలంగా సాగుతున్న శివాయిగూడెం కొత్త కాలనీ ఇళ్ల స్థలాల సమస్య ఒక కొలిక్కి చేరుకుంది. రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం వద్ద అనేకమంది పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు. అట్టి స్థలాల్లో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి ఇండ్ల పథకం కోసం పేద ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ వాళ్లకి ఎటువంటి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ నుండి సాయం అందలేదు. అట్టి ప్లాట్లను నిర్మాణం చేపట్టలేదని కారణం చెబుతూ ప్లాట్ల బై బ్యాక్ చేపడుతున్నట్టు గతంలో స్థానిక ఎంఆర్ఓ తెలియజేశారు. అప్పటినుండి దానికి వ్యతిరేకంగా పలుదపాలుగా ఇండ్ల స్థలాల సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించారు. ఆదివారం నాడు పట్టాలు కలిగిన ప్రతి ఒక్కరు తమ ప్లాట్లను దగ్గించుకోవడం కోసం కదలిరవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాలు హాజరయ్యారు. కాలనీలో పేదలను ప్లాట్ల మీదకు రానివ్వకుండా భారీ పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎటువంటి ఘర్షణలు జరగకుండా ఉండాలని సిపిఎం ప్రతినిధి బృందాన్ని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏసీపి రమణమూర్తి లు సమస్య పరిష్కారానికి చొరవ చేసి చర్చలు జరిపారు. అధికారులతో సిపిఎం ప్రతినిధి బృందం జరిపిన చర్చలు సఫలం చెందాయి. ఒరిజినల్ పట్టాలు కలిగిన పేదలు మరొకసారి ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం ఇస్తున్నట్టు అధికారులు తెలియజేశారు. అలాగే ఇప్పటికే నివాసం ఉంటున్న ఇండ్ల జోలికి వెళ్ళమని హామీని ఇచ్చారు. వారికి అవసరమైన కరెంటు మీటర్లు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని రఘునాధపాలెం ఎమ్మార్వో కి తెలియజేశారు. ఈ చర్చల్లో ఖమ్మం ఆర్డీవో, ఏసిపి, రఘునాధపాలెం ఎమ్మార్వో లూధర్ విల్సన్, రఘునాథపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా సాహెబ్, ఎం ఏ జబ్బర్, ఖమ్మం నగర నాయకులు షేక్ నాగులు మీరా, షేక్ సైదులు, రఘునాథపాలెం మండల నాయకులు కూచిపూడి నరేష్, గుగులోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న




## -పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మేకల మల్లిబాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం

**అక్షర విజేత కామేపల్లి:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా ఈనెల 8వ తారీకు నుండి 11 వ తారీకు వరకు జరుగు జాతర మహోత్సవ కార్యక్రమం మరియు కళ్యాణం సందర్భంగా ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కామేపల్లి పి ఏ సి ఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కొణిదెల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డెపూడి నారాయణరావు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గ్రామ పెద్దలు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు మరియు పూజారులతో మేళతాళాలతో ఎదురు వెళ్లి శాస్త్రోక్తంగా ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని, ఖమ్మం జిల్లాలో విశేష ప్రాచుర్యం పొందిన, పురాతనమైన దేవాలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, స్వామివారి కరుణాకటాక్షాలు వల్ల గ్రామాలు రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కాకతీయుల కాలంలో ప్రతిష్టించబడిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని, ప్రతి సంవత్సరం నాలుగు రోజులపాటు జాతర కార్యక్రమం వైభవంగా జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జునరావు, మద్దినేని రమేష్, ధరావత్ అనురాధ,శీలం పుల్లయ్య, భూక్యా నాగేంద్రబాబు, దిండిగల శబరినాథ్, దొడ్ల వేణు, బత్తుల వీరబాబు, పసుమర్తి సత్యం, కొమ్మినేని అప్పారావు, బత్తుల వీరబాబు బత్తుల ఉపేందర్ దండగల దేవేంద్ర దొడ్ల మల్లేశం బొగ్గారపు వెంకటేశ్వర్లు అంబడిపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి వెంకటేశ్వర్లు,

# యునైటెడ్ ముస్లిం యూత్ మూవ్మెంట్ అధ్యక్షునిగా సయ్యద్ ఇమాదుద్దీన్ , కార్యదర్శి గా ఉమర్ షరీఫ్




**అక్షర విజేత ఖమ్మం:**

జమాఅతె ఇస్లామీ హింద్ అజీజ్ గల్లి లోని స్థానిక కార్యాలయం లో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ మరియు జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ఆధ్యర్యంలో జరిగిన ఎన్నికలలో యునైటెడ్ ముస్లిం యూత్ మూవ్మెంట్ అధ్యక్షునిగా సయ్యద్ ఇమాదుద్దీన్ ప్రధాన కార్యదర్శి గా ఉమర్ షరీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ యువత లో నైతిక విలువలు పెంపొందించేదుకు మరియు చెడులనుండి కాపాడేందుకు సంస్థ పని చేస్తుందని చెప్పారు యువతలో మంచి నైపుణ్యాలను పెంపొందించటానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు ఈ సమావేశంలో మోఈజ్ షరీఫ్, అబ్దుల్లా, యాసర్,పర్వేజ్, ఇర్షాద్, ఇజాజ్, హనీఫ్, అనస్ తదితరులు పాల్గొన్నారు.

# చావా చిత్రానికి తరలిన యువకులు,పిల్లలు

**అక్షర విజేత వర్ధన్నపేట**



చావా చిత్రాన్ని వీక్షించేందుకు యువత, పిల్లలు భారీగా తరలి వెళ్లారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన సుమారు 350 మంది యువకులు,పిల్లలు,మహిళలు అందరూ కలిసి ఛత్రపతి శివాజీ మహరాజ్ తనయుడు శంబాజి మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా చిత్రీకరించిన చావా సినిమాను విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచితంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి,ఐత రవికుమార్,పెద్దూరి రాజుకుమార్,తాల్లపెల్లి రమేష్,జోగుల ఎల్లస్వామి, సట్ల రాజు,గడ్డం శ్రీనివాస్,మహంత్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# భాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల చేయూత




## -ఆర్థిక సహాయం అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్

**అక్షర విజేత వర్ధన్నపేట**

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు చేయుతనందించి ఉదారతను చాటుకున్నారు. మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఎండీ ఖలీల్,నిమ్మనబోయిన రమేష్ లు ఇటీవల మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు సహృదయ చోటు బాయ్ ఇరు కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందజేయగా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఖలీల్ కుటుంబానికి రెండు వేల రూపాయలు,రమేష్ కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి, నాయకులు వలిపాషా,గజ్జెల సదయ్య,నాంపల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి,మడత ప్రశాంత్, తీగల సునీతా గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుప్రసాద్ ను సన్మానించిన మస్జీద్ కమిటీ సభ్యులు

-పవిత్ర రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్



**అక్షర విజేత వర్ధన్నపేట**

యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్ ను మస్జీద్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆదివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ మస్జీద్ ను సందర్శించారు.ఈ సందర్భంగా త్వరలో జరిగే రంజాన్ పండుగ సందర్భంగా మస్జీద్ కమిటీ సభ్యులు భానుప్రసాద్ ను పెయింటింగ్ వేయించాల్సిందిగా కోరారు. సానుకూలంగా స్పందించి మస్జీద్ కు పెయింటింగ్ అయ్యే ఖర్చులు తానే స్వయంగా చెల్లిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మస్జీద్ కమిటీ సభ్యులు భానుప్రసాద్ ను శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనారిటీలు చేపడుతున్న ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో చేస్తారని,అదేవిదంగా రంజాన్ పండుగను కూడా అత్యంత వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.







# ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ (స్టేట్ లెవెల్) 2024-2025 పరీక్షలో మెరిసిన శ్లోక ద స్కూల్ విద్యార్థులు..






**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

2024 - 2025 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ (స్టేట్ లెవల్) పరీక్షలో శ్లోకా ది స్కూల్లోని నలుగురు విద్యార్థులు అశేష ప్రతిభ కనబరిచి సంస్థకు గర్వకారణంగా నిలిచారు.ప్రతిభ కనబరిచిన వారిలో, 6వ తరగతికి చెందిన తిగుళ్ల సహస్ర రెడ్డి అసాధారణమైన విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రదర్శిస్తూ గణిత ఒలింపియాడ్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. 8వ తరగతికి చెందిన తిప్పర్తి సాయి శ్రీనిధి గణిత ఒలింపియాడ్ లో జిల్లా ప్రథమ ర్యాంక్ , 9వ తరగతికి చెందిన కొత్తపల్లి కౌశిక్ రెడ్డి గణిత ఒలింపియాడ్ లో జిల్లా ప్రథమ ర్యాంక్ 6వ తరగతికి చెందిన మద్దుల అశ్రిత రెడ్డి సైన్స్ ఒలింపియాడ్ లో జిల్లా ప్రథమ ర్యాంక్లు సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో జరిగిన ప్రతిష్టాత్మకమైన సన్మాన కార్యక్రమంలో అవార్డులు, సర్టిఫికెట్లతో సత్కరించటం జరిగింది. ఈ అవార్డులను ఐబిఓ డైరక్టర్ అంతోటి రామకృష్ణ తెలంగాణ అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ప్రఖ్యాత సినీ నటులు, ప్రముఖ సైకాలజిస్ట్ సత్య గణేష్ తో కలిసి ప్రదానం చేశారు.శ్లోక ది స్కూల్ చైర్మన్ మారం వెంకటరెడ్డి విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శనకి వారిని అభినందించారు. ఈ విజయానికి సహకరించిన తల్లితండ్రులను, ఉపాధ్యాయులను అభినందించారు.ఇటువంటి అద్భుతమైన విజయాలు ఇతర విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో రాణించటానికి, వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచటానికి ప్రేరణ ఇస్తాయని తెలియచేశారు.

# రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్యుఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గోపలి పవన్ కుమార్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా నూతనంగా నియమితులైన గోపలి పవన్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన గోపలి పవన్ కుమార్ ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా గోపలి పవన్ కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. జిల్లాలో, నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నా మీద నమ్మకంతో ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు.

## డయల్ యువర్ ఎమ్మెల్యేతో సమస్యల పరిష్కారం

### -వర్ధన్నపేట వంశరాజుల కాలనీని అప్పటికప్పుడు సందర్శించిన అధికార యంత్రాంగం

### -సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే నాగరాజుకు కాలనీ వాసుల కృతజ్ఞతలు

**అక్షర విజేత వర్ధన్నపేట**



వర్ధన్నపేట నియోజకవర్గం వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ యువర్ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో అప్పటికప్పుడు అధికార యంత్రాంగం స్పందించి గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నారు.అందులో భాగంగా వర్ధన్నపేట పట్టణంలోని వంశరాజుల కాలనీలో వీధిలైట్లు, కరెంటు సమస్య,డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉందని డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ కాల్ రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ బాబు ను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడంతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది సకాలంలో స్పందించి ఆదివారం ఉదయం తమ సిబ్బందితో కలిసి కాలనీని సందర్శించి మురికి కాలువలు శుభ్రం చేపించారు.డయల్ యువర్ ఎమ్మెల్యేకి కాల్ చేసి చెప్పగానే 24 గంటల్లోపే స్పందించి తమ సమస్యను పరిష్కరించినందుకు వంశరాజుల కాలనీ ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు డబ్బులు ఖర్చు చేసుకొని తన దగ్గరికి రాకుండా ఉచితంగా ఒక టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 గత కొద్ది నెలల క్రితమే నెంబర్ ప్రారంభించారు.నియోజకవర్గ ప్రజలందరూ ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోపరుచుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.



## నాలుగవ తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం

### -వర్ధన్నపేట సమితి అధ్యక్షులు రవీందర్



**అక్షర విజేత వర్ధన్నపేట**

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన జీవో నెంబర్ (6 )లో ఆఫీస్ సబార్డినెట్ నైట్ వాచ్మెన్ పోస్టులను న్యూమరైజ్ చేస్తూ కారుణ్య నియామకంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించడం వల్ల తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని వర్ధన్నపేట సమితి అధ్యక్షులు కొత్తపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 25 సంవత్సరంలుగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఆఫీస్ సబార్డినేట్లకు అన్ని అర్హతలు ఉండి డిగ్రీ,పీజీ,బీటెక్ చదివి అర్హతలు ఉన్నప్పటికీ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఖాళీలు లేవని ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే ఖాళీలు చూపించడంతో కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆఫీస్ సభాఆర్డినేటుగా ఉద్యోగంలో చేరి 25 సంవత్సరంల నుండి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం ఖాళీలు లేవనే సాకుతో ప్రమోషన్ కల్పించకుండా ఇతర డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన వారికి మాత్రం జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ సర్వీస్ లో ఉన్న ఆఫీస్ అపార్ట్మెంట్లకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు.25 సంవత్సరముల క్రితం అపాయింట్ అయ్యి సర్వీస్ చేస్తున్న ప్రమోషన్ కు నోచుకోకుండా ఈ జిఓ నెం (6) తో ఇప్పటికైనా మా మీద ప్రభుత్వం చొరవ చూపి తమకు కూడా న్యూమరైజ్ పోస్ట్ చేసి తమ అర్హత తగ్గ జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో వర్ధన్నపేట సమితి కార్యదర్శి మునుకుంట్ల వెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఎండి జావేద్,ఉపాధ్యక్షులు కంచర్ల ప్రభుదాస్,కోఆప్షన్ సభ్యులు గాయల సుమన్, మహిళా అధ్యక్షురాలు అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు

### -భార్యాభర్తలకు గాయాలు



**అక్షర విజేత కొండపాక**

అదుపు తప్పి కారు చెట్టుకు ఢీ కొట్టిన సంఘటనలో భార్యా భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక శివారులో రాజీవ్ రహదారి పై ఆదివారం చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ సనత్ నగర్ ప్రాంతంకు చెందిన సందీప్, అనిలా భార్యా భర్త ఇద్దరు కలిసి హైదరాబాద్ నుంచి ధర్మపురి దైవ దర్శనానికి వెళ్తుండగా కొమురవెల్లి కమాన్ దాటాక కొండపాక శివారులో గౌరాయపల్లి స్టేజి వద్ద వీరి కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది.దాంతో వారిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ మహేష్ ఘటన ప్రాంతానికి చేరుకుని గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.






## "ప్రఖ్యాత పరిశోధనా సంస్థల సందర్శన" విద్యార్థులకు స్ఫూర్తిదాయకం






### -అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం వ్యవస్థాపకులు గోళ్ళమూడి రమేష్ బాబు,

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

హైదరాబాదులో నెలకొల్పబడి, జాతీయస్థాయిలో విశిష్ట సేవలు అందిస్తున్న "నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్" (ఎన్ ఐ ఎన్), సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబి) పరిశోధనా సంస్థల సందర్శన కార్యక్రమం ఆదివారం విజయవంతం అయిందని, ఇది విద్యార్థుల్లో విజ్ఞాన స్ఫూర్తిని నింపిందని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం వ్యవస్థాపకులు గోళ్ళమూడి రమేష్ బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారము, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మార్గదర్శకత్వంలో, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ఫోరం- తెలంగాణ వారి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మొదటగా ఉస్మానియా విశ్వవిద్యాలయం దగ్గరలోని తార్నాక లో ఉన్న ఎన్ ఐ ఎన్ లో ఉన్న ఫుడ్ అండ్ హెల్త్ మ్యూజియం ను సందర్శించారు. ప్రముఖ న్యూట్రిషన్ రీసెర్చ్ శాస్త్రవేత్త, బయో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ జి. భాను ప్రకాష్ రెడ్డి, డాక్టర్ ఎస్. శ్రీనివాసరెడ్డి తో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు - పోషకాహారము ప్రాముఖ్యత గురించి విద్యార్థులు అవగాహన చేసుకున్నారు.ఆ తదుపరి భారతదేశంలో డిఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేసిన ప్రఖ్యాత పరిశోధనా సంస్థ సి సి ఎం బిని విద్యార్థులు సందర్శించారు.రీసెర్చ్ స్కాలర్ డాక్టర్ ఆదిత్య, బి.వి. రామకృష్ణ లు సీసీఎంబి లో నిర్వహిస్తున్న వివిధ పరిశోధనలను, జన్యుపరమైనటువంటి వ్యాధులు- అధ్యయనాల ప్రాముఖ్యతను,లింగ నిర్ధారణలో %శ,¯% క్రోమోజోముల పాత్రను వివరించారు.పుట్టబోయేది బాలుడా లేక బాలికనా అనే విషయాన్ని కేవలం తండ్రి క్రోమోజములు మాత్రమే నిర్ణయిస్తాయని, ఇందులో తల్లి పాత్ర ఏమీ ఉండదని వివరించారు. ఆడపిల్ల పుడితే తల్లిని నిందించడం వంటి మూఢాచారాన్ని మానుకోవాలని వారు కోరారు.వేలం వెర్రిగా ప్రతి ఒక్కరూ కంప్యూటర్ విద్యకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విజ్ఞాన శాస్త్ర పరిశోధనా రంగం ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం సూర్యాపేట జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మొట్టమొదటిసారి అత్యంత అరుదైన అవకాశాన్ని కల్పించిన రమేష్ బాబు కి నేలమర్రి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కార్యక్రమం కన్వీనర్ డి. రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి, ముఖ్యంగా విద్యార్థులు పరిశోధనా రంగం వైపు పయనించే విధంగా రూపకల్పన చేసిన ఈ కార్యక్రమంలో, మునగాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేలమర్రి, ప్రాథమికోన్నత పాఠశాల మాధవరం, తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల , ఎమ్మెస్సార్ సెంట్రల్ స్కూల్ దురాజ్ పల్లి పాఠశాలల నుండి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేస్తున్న రమేష్ బాబును ఉపాధ్యాయులను, ప్రముఖ ఆహార శాస్త్రవేత్త డాక్టర్ భాను ప్రకాష్ రెడ్డి అభినందించడమే కాకుండా మొమెంటో, శాలువా, పుస్తక బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. రవికుమార్, బి. సైదులు గౌడ్, సత్యనారాయణ, భాను శ్రీ, రహమతుల్లా, ఉమాదేవి, పుష్పలత, శ్రీధర్, సుష్మిత, వర్ష, ఏడుకొండలు, డీఎస్ఓ దేవరాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనమండలి సభ్యులు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాత్రికేయ సమావేశం





**అక్షర విజేత భద్రాచలం :**

అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నారు.సొంత పార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి పేరు మర్చిపోతున్న కాంట్రాక్టర్ కమిషన్లు ఇసుక దందాలే కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు.రాష్ట్రంలో ఏ గ్రామంలో కూడా 30% పైగా రైతు రుణమాఫీ కాలేదు.కాంగ్రెస్ వస్తే కష్టాలు కొనితెసుకున్నట్టనేది అర్థమవుతుంది.మళ్లీ పాత రోజులు పల్లెల్లో దర్శనమిస్తున్నాయి ఏరియా బస్తాల కోసం చెప్పులు లైన్లో పెట్టి నిలబల్సిన పరిస్థితి వచ్చింది.పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక్క వాటర్ ట్యాంక్ కూడా రాలేదు ఇప్పుడు హైదరాబాద్ నగరం ఎటు చూసిన వాటర్ ట్యాంకులు దర్శినిస్తున్నాయి. గోదావరి పరివాహ ప్రాంతమంతా ఇసుక వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది.. ఫఇసుక మాఫియా మీద ఉన్న ప్రేమ ప్రజల మీద కాంగ్రెస్ సర్కార్ ప్రేమ లేదు.2000 రూపాయల పింఛను 4000 పెంచుతామని చెప్పి పింఛను పెంచే ఆలోచన లేకుండా కాలయపన పనిచేస్తున్న కాంగ్రెస్.రాష్ట్ర సచివాలయం ముందు కాంట్రాక్టర్లు ఆందోళన చేపట్టారు అంటే తెలంగాణ రాష్ట్ర పరువు కాంగ్రెస్ ప్రభుత్వం నడి బజార్లో తీసివేస్తుంది..

రాష్ట్రంలో పేద గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన కేసీఆర్ కిట్టు ఎందుకు ఇప్పుడు ఇవ్వడం లేదు.. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఆరోగ్య శ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ కొనసాగించారు.ఉత్తర తెలంగాణ అంతా నీళ్లు లేకుండా ఎండిపోతుంది నీళ్ల కోసం మరో పోరాటం చేసే సమయం ఆసన్నమవుతుంది కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుంది. తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రథోత్సవ వేడుకకు బీఆర్ఎస్ సిద్ధం అవుతుంది ఏప్రిల్ 27న లక్షలాదిమంది మధ్య వరంగల్ నగరంలో బహిరంగ సభ జరగబోతోంది.. తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీగా బహిరంగ సభ చేయడానికి ప్రజలందరూ కృషి చేయాలని అన్నారు.. ఈ పాత్రికేయుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, మండల నాయకులు అయినలా రామకృష్ణ,గోసుల వెంకట శ్రీనివాస్, చిట్టిమల్ల అనిల్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు కబ్జాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

### -పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కోనారెడ్డి చెరువు కట్టను పట్టించుకోలేదు

### -కోనారెడ్డి చెరువు కబ్జాకు గురైందని ఇప్పుడే గుర్తొచ్చిందా

### -వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**అక్షర విజేత వర్ధన్నపేట**

:బిఆర్ఎస్ నాయకులు కోనారెడ్డి చెరువు కబ్జాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో కోనారెడ్డి చెరువు కట్ట తెగితే ఒక్క రూపాయి పని చెయ్యలేదు,తట్టెడు మట్టి గాని పోసిన పాపాన పోలేదని మండిపడ్డారు.కోనారెడ్డి చెరువు కబ్జా అయిందని ఇప్పుడే గుర్తొచ్చిందా? గత పది సంవత్సరాలుగా చెరువు కబ్జా గురించి నోరు మెదుపలేదు ఎందుకని ప్రశ్నించారు.ఏదైనా ఉంటే అది లీగల్ గా అధికార యంత్రాంగం చూసుకుంటుందని పార్టీలకు సంబంధం లేదన్నారు.

నేడు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గత సంవత్సరం వర్షాకాలంలో,అదేవిధంగా ఈ సంవత్సరం వర్షాకాలంలో మళ్ళీ చెరువు కట్ట తెగకుండ అధికారులను అప్రమత్తం చేసి కట్టను కాపాడడం జరిగిందని తెలిపారు.చెరువు అభివృద్ధి గురించి ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని,అంతేకాకుండా ఈ మధ్య కోనారెడ్డి చెరువు ఊర కాలువలు,ఎస్సారెస్పి కాలువలు ఎండ,నీడ అనకుండా సంబంధిత అధికారులను వెంటబెట్టుకొని ల్యాబర్తి,వెంకట్రావుపల్లి,రావూరు, రోల్లకల్లు గ్రామాలలోని పంటపొలాల వెంబడి కాలువల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడిక మట్టిని కాలువల్లో కంప చెట్లను జెసిబిలతో తొలగించి కాలువల ద్వారా నీటిని పంటపొలాలకి అందించిన ఘనత మా నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకే దక్కుతుందని అన్నారు.ఎస్సారెస్పీ నీటిని కాల్వల ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఎకరాకు నీరు అందించడంతో ఇవ్వాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కానీ గత పది సంవత్సరాలుగా మీ బిఆర్ఎస్ పాలనలో ఏనాడైనా చెరువును గానీ, కాలువలను గానీ కోనారెడ్డీ చెరువు ఆయకట్టు రైతులను గాని పట్టించుకున్నారా...? అని బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు.ఒక భాధ్యత గల



కాంగ్రెస్ పార్టీలో అధికార ప్రతినిధి హెూదాలో పనిచేస్తున్న పెద్ద మనిషిని వార్డు మెంబర్ గా గెలువలేవు అనడం విలువలు మరచి మాట్లాడడమేనని,ఏ మాత్రం సహేతుకం కాదన్నారు.కోనారెడ్డి చెరువు కబ్జాపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.కోనారెడ్డి చెరువునే కాదు,గత పది సంవత్సరాల కాలంలో కబ్జాలకు గురైన వాటి పై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కనీసం బిఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు.

# దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం



-ఒక్కటే రోజున 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 11,600 కోట్ల రూపాయలు కేటాయించడం.

-నిధులు కేటాయిస్తూ విద్యా శాఖ అధికారులతో ఉత్తర్వులు జారీ చేయించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

-మీడియా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అక్షర విజేత ఖమ్మం:

అంతర్జాతీయ ప్రమాణాలతో 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి 11,600 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకమైనదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, సామన్య, మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల మాదిరిగా దేశంలో ప్రైవేటు విద్యా సంస్థలు కూడా ఉండవన్నారు. గత కొద్ది నెలల క్రితం ప్రజా ప్రభుత్వం మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసి నిధులు కేటాయించిందన్నారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం రోజున 55 పాఠశాలలకు నిధులు కేటాయిస్తూ విద్యాశాఖ అధికారులతో విడుదల చేయించిన ఉత్తర్వులను చూపించారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అందులో విద్యా బోధన చేసే ఉపాధ్యాయులకు కూడా అక్కడే వసతి కల్పించడానికి గృహ సముదాయాన్ని నిర్మిస్తామన్నారు. విద్యార్థులకు అన్ని వసతులతో పాటు సాంకేతికంగా






అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేయడానికి డిజైన్ చేశామన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన ల్యాబ్స్, లైబ్రరీ తో పాటు మినీయాప్ థియేటర్ కూడా ఉండేలా డిజైన్ చేసిన ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు పేద, బడుగు, బలహీనవర్గాల కుటుంబాలకు, ప్రయివేటు విద్యాసంస్థల్లో లక్షలకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించలేని వారికి ఉపయోగపడుతాయన్నారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రపంచంతో పోటీపడే విధంగా సిలబస్ ను కూడా రూపొందిస్తున్నట్టు చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మా హాయాంలో ఏర్పాటు కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నాము. సామాజిక మార్పు కోసం సమాజంలో ఉన్న అన్ని వర్గాల అభ్యున్నతికి పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం పూనుకొని పనిచేయాలని మా నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే చెప్పినటువంటి మార్గ నిర్దేశకాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ సమాజానికి మేలు చేయాలన్న ఆలోచనతో ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నదన్నారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే సంస్థల్లో పని చేసే విధంగా ఎదుగుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, ప్రభుత్వం పోగేస్తున్న ప్రతి పైసను ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి మాత్రమే వినియోగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటే సారి 55 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడారు. మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, బలరాంనాయక్, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారె ఆదినారయణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన డిసిసి అధ్యక్షుడు



అక్షర విజేత కొండపాక

కొండపాక మండలం లోని పలు గ్రామాల్లో సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆదివారం ప్రారంభించాడు. దుద్దెడ, రాంపల్లి గ్రామాల్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో కనీస వసతుల కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగరావు, నాయకులు ఆనంతుల నరేందర్, బూర్గుల సురేందర్ రావు ,కోయడ వెంకటేశం, సుదర్శన్, పర్శరాములు, కొమ్ము మల్లికార్జున్,శ్రీకాంత్, సురేందర్, అంబటి రాజు, అంజయ్య, సిద్దులు, వడ్లకొండ రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## 'మహిళలు ౹మహారాణులు' మహిళ శ్రీ శక్తి అవార్డ్స్



అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం నగరంలో వైరా రోడ్ లో గల పసుమర్తి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం పౌర సమితి , మహాత్మా గాంధీ ఫౌండేషన్ , పులిపాటి నగర్ వాసవి క్లబ్ , పులిపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 18 మంది మహిళా మణులకు శ్రీశక్తి అవార్డు ప్రదానం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవాగుల సంపన్నుడు , పౌర సమితి అధ్యక్షులు పులిపాటి ప్రసాద్ పాల్గొని గత పది సంవత్సరాల నుండి అనేక రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలను గుర్తించి సేవా అవార్డులు అందిస్తు శాలువతో సత్కరించి మాట్లాడారు . ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని రీతిలో కార్యక్రమం జరిగిందని , ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించామని , విభిన్న అన్ని రంగాల్లో సేవా భావంతో... పనిచేస్తున్న మహిళలు ను సత్కారించటం సంతోషం అని తెలియజేశారు . పౌరసమితి ఇలాంటి కార్యక్రమాలు చేయటానికి ముందు ఉంటుంది అని అన్నారు . ఈ కార్యక్రమం లో పౌరసమితి షేక్ ఖాసీమ్ , వరప్రసాద్ , బొగ్గవరపు సతీష్ , పసుమర్తి శ్రీనివాస్ , తెలంగాణ రాష్ట్రలి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ ,కొల్లూరు కృష్ణమూర్తి , పద్మజరెడ్డి , శ్రీ కళ రెడ్డి , గుమ్మడవెల్లి శ్రీనివాస్ , పలువురు ప్రముఖులు , మరియు పులిపాటి పారా , మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ , స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వా దవాఖాన అంటేనే ఆమడ దూరంలో

-రోగులకు అందుబాటులో లేని వైద్య సిబ్బంది!?

-బయోమెట్రిక్ లో హాజరు...విధులకు గైర్హాజరు

-డస్ట్ బిన్ లో మద్యం సీసాలు...సమయపాలన పాటించని వైద్యులు

-పర్యవేక్షణలో నిర్లక్ష్యం ఎందుకు?

-హెల్త్ ఇన్ స్పెక్టర్ తనిఖీలెక్కడ..?

అక్షరవిజేత మహబూబాబాద్ ప్రతినిధి:




జిల్లా కేంద్రంలో నిత్యం వందలాది రోగులతో కిటకిటలాడే మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మద్యం సీసాలతో...అపరిశుభ్ర వాతావరణంతో దర్శనమిస్తుంది. పట్టించుకోవాల్సిన ఆసుపత్రి సూపరిండిండెంట్ జాడ లేదు.పర్యవేక్షణాధికారి నిర్లక్ష్య వైఖరిపట్ల జిల్లాలోని నలుమూలాల నుండి ఆసుపత్రి కి వచ్చే రోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఇందిరా మహిళా శక్తి కాంటీన్ చెత్తబుట్టలలో బీరు సీసాలు దర్శనమిచ్చాయి.నిత్యం రోగులతో కిటకిటలాడే ఆసుపత్రులో పరిశుభ్రంగా ఉండాల్సిన ప్రదేశాలలో మందు సీసాలు దర్శనమిస్తున్నాయి.ఇలాంటి సంఘటనలు ఇప్పుడే మొదటిసారి కాదు.గతంలో కూడా ఆసుపత్రి ఆవరణలో పలు సంఘటన లపై కథనాలు వెలువడిన ఆసుపత్రి సూపరిండెండెంట్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని,ఆసుపత్రిలో పనిచేసే కొందరు డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటించకుండా,రోగులకు అందుబాటులో ఉండకుండా కేవలం బయోమెట్రిక్ లో హాజరు వేసుకుని తిరిగి తమ తమ ప్రైవేటు క్లినిక్ లలో విధులను నిర్వర్తిస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు రోగులు వాపోతున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు,పర్యవేక్షణ చేయని ఆసుపత్రి సూపరిండెంట్,హెల్త్ ఇన్స్పెక్టర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



## తపాస్ పల్లి నుండి సాగునీటిని విడుదల చేయాలని వినతి

-ఎంపీని కలిసిన కొండపాక గ్రామాల రైతులు

-డి ఫోర్ కాల్వల ద్వారా చెరువులకు నీరు అందివ్వాలి



అక్షర విజేత కొండపాక

తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలంలో పలు గ్రామాల చెరువులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావుకు రైతులు వినతిపత్రం అందజేశారు. తపాస్ పల్లి డి ఫోర్ కాల్వ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు గతంలో చెరువులను నింపారని ప్రస్తుతం నీరు రాకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయంలో ఎంపీ రఘునందన్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయాలని చెపినట్టు వారు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల రైతులు నాయకులు ఎంపీ ని కలిసిన వారిలో ఉన్నారు.

# రాబోయేది మళ్లీ కేసిఆర్ ప్రభుత్వమే మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి).

-బండ రావిరాల గ్రామానికి చెందిన పలువురు బిఎస్పీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే అని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం బండరావిరాల గ్రామానికి చెందిన పలువురు బిఎస్పి పార్టీ చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బిఆర్ఏస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరుగ్యారంటీల్లో ఏ ఒక్కహామీ నెరవేరలేదని మళ్ళీ రాష్ట్రప్రజలు కేసీఆర్ రాజ్యమే కోరుతున్నారని, రాబోయేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.



## ఎస్సీ ఎస్టీ బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజకీయ పోరాటం చేయాలి.

-కుల సంఘాల ఐక్య వేదిక సమావేశం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకుల అభివాదం.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



ములుగు జిల్లా కేంద్రం రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో సామాజిక న్యాయ వేదిక నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశములో పొరిక శ్యామల్ నాయక్ జిల్లా అధ్యక్షలు ఆధ్వర్యం లోజరిగింది. ముఖ్య అతిథులుగా న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యేషబోయిన సాంబయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ల ఐక్యత ద్వారానే బహుజన రాజ్యం వస్తుందని బీసీ సమాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాడపు దేవేందర్, కుమ్మరి రఘు ముదిరాజ్, పద్మశాలి సంఘం కందకట్ల సారయ్య, మున్నూరు కాపు రాణాప్రతాప్, పేరుక సంఘం వక్కల నర్సయ్య, పెట్టెం మల్లికార్జున్, యాదవ సంఘం మర్రి గట్టయ్య, సింగర బోయిన సమ్మయ్య యాదవ్, ఏల్పుల బుచ్చన్న యాదవ్, ముస్లిం నాయకులు ఎండి యాసిన్, లంబాడీ సంఘం బాలాజీ నాయక్, మాదిగ సంఘం నుండి దూడపాక రాజేందర్, వడ్డెర సంఘం నుండి గండికోట వెంకట్ కుమార్ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో ఆదివారం ఐఎంఏ ఆధ్వర్యంలో మెగా మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు,శిబిరంలో 192 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారని నిర్వాహకులు తెలిపారు.వ్యాధి నిర్ధారించబడిన రోగులకు వైద్యుల సూచనల మేరకు వాడవలసిన మందులను ఉచితంగా శిబిరంలో అందించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి,ఐఎంఏ మహిళా ప్రతినిధి డాక్టర్ వోడ్నల రజిత,నేత్ర వైద్యులు డాక్టర్ మృదుల రెడ్డి,ఇఎన్ టీ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్,దంత వైద్యులు డాక్టర్ రాజశేఖర్ మరియు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ మరియు వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ పెన్షనర్స్ భవననిర్మాణ నిధికి రూ.21,116 అందజేత....




**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశం నందు చిత్తనూరు. పద్మజ -రంగయ్య రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ సంఘ సభ్యత్వం తీసుకొని భవన నిర్మాణ నిధికి రూపాయలు 21,116 అందజేసినారు. ఈ సందర్భంగా వారిని శాలువతో సత్కారం చేసి అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ దంపతులకు సంఘం తరపున ధన్యవాదములు తెలియజేసినారు. దాత రంగయ్య -పద్మజ మాట్లాడుతూ, సంఘ భవన నిర్మాణం కొరకు కార్యవర్గం, సభ్యులు ఎంత కృషి చేసినారో అర్థంవుతుంది.సంఘ సేవాసదనం చూసిన తరువాత మావంతు ఆర్థిక సహాయం అందజేయాలని అనిపించి అందజేసినాము అన్నారు. అవకాశం ఇచ్చిన పెద్దలందరికి అందరికి కృతజ్ఞతలు తెలిపినారు.జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ సంఘం ద్వార సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా సభ్యుల పుట్టినరోజు, పెండ్లిరోజుల సందర్భంగా బీదలకు నిత్యావసరం సరుకులు, మహిళా వృద్ధాఆశ్రమంలో మాతలకు భోజనాలు, పండ్లు, అవసరమైన వస్తూ సామాగ్రి అందజేస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగనూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, జంపాల యాదగిరి, గుమ్మడవల్లి కోటయ్య, వనం బుచ్చయ్య, లోకేష్, బొలుసానిసత్యనారాయణ,తాడిశెట్టి సుదర్శన్, అలంపల్లి శ్రీనివాసులు, అప్పం వీరయ్య, భారతమ్మ తదితరులు పాలుగోన్నారు.

## జై పద్మశాలి జై మార్కండేయ.



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగిన అఖిలభారత పద్మశాలి సంఘం 17వ మహాసభ మరియు తెలంగాణ ప్రాంతీయ పద్మశాలి 8వ మహాసభలకు విచ్చేసి సభను విజయవంతం చేసిన దేవరకొండ నియోజకవర్గం మండల అధ్యక్షులు కార్యదర్శులకు కుల బాంధవులకు మరియు దేవరకొండ పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి మరియు కార్యవర్గ కమిటీ సభ్యులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం.






# అన్నా అంటే నేనున్నా అనే భరోసా సురమోని సత్యనారాయణ.










**-ఇబ్రహీంపట్నం జర్నలిస్టుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడుతున్న నాయకుడు.**

**-ఇబ్రహీంపట్నం టీయూడబ్ల్యూజే (హెచ్ 143) అధ్యక్షులు సురమోని సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం జర్నలిస్టుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడుతున్న నాయకుడు అన్నా అంటే నేనున్నా అనే భరోసా సురమోని సత్యనారాయణ. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సామాన్య నిరుపేద కుటుంబంలో పుట్టి సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, ఇంటర్మీడియట్ చదువు చదువుకునే ఏబీవీపీ కళాశాల అధ్యక్షునిగా ఎన్నికయి విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు చేసి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఇంటర్మీడియట్ చదివేటప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చిన స్కాలర్షిప్ ను దారిద్ర రేఖకు దిగువ ఉన్న విద్యార్థులు మాత్రమే తీసుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వానికి వెనక్కి పంపిన వ్యక్తి గా గుర్తింపు. ఈ విషయంపై అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్జెడి అధికారి వచ్చి అభినందించడం జరిగింది. 2005లో జెమినీ టీవీ రిపోర్టర్ గా మీడియా రంగంలో అడుగుపెట్టి 2006లో టీవీ 5 ఛానల్ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు టీవీ5 ఇబ్రహీంపట్నం కాంసెన్సీ సీనియర్ రిపోర్టర్ గా కొనసాగుతున్నారు. 2006 లో ఐజేయు (ఏపీయూడబ్ల్యూజే) సభ్యుడిగా చేరి నూతన రిపోర్టర్లను ప్రోత్సహించడం జరిగింది. 2010 నుండి 12 వరకు తెలంగాణ ఉద్యమ సమయం కాబట్టి తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జర్నలిస్టులు చేస్తున్న ఉద్యమానికి సహకారం అందిస్తూ టిజేయూలో అల్లం నారాయణకు మద్దతుగా చేరడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని మొట్టమొదటిసారిగా ఎఫ్.టి.పి (ఫైల్ ట్రాన్స్ఫర్ ప్రోటోకాల్) పద్ధతిని అమలు పరచడం జరిగింది. 2012లో టీజేపి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంలో చేరడం జరిగింది. జర్నలిస్టులకు జీతభత్యాలు లేవు జర్నలిస్టులకు ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వస్తున్న తరుణంలో జర్నలిస్టుల హెల్త్ కార్డు అమలు తీరుపై పోరాటం చేయడం జరిగింది. అన్ని ఆసుపత్రులలో జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయాలని డిమాండ్ తో పనిచేయడం జరిగింది.

**తెలంగాణ జర్నలిస్టుల ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సత్యనారాయణ.**

తెలంగాణ జేఏసీ తరపున 2013లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పలుమార్లు పాల్గొనడం జరిగింది. 2014లో టీఈడబ్ల్యూజే (హెచ్ 143) ఎస్టీ అభ్యర్థిని ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించి విజయం సాధించడం జరిగింది. 2018 నుండి ఇప్పటివరకు టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. 2022లో నూతన కార్యవర్గం ఎన్నిక కోసం తాను రాజీనామా చేసిన యూనియన్ పెద్దలు ఒప్పుకోకపోవడంతో అధ్యక్షుడిగా కొనసాగాడు. మళ్లీ జర్నలిస్టులకు ఇల్లు కావాలని ఉద్దేశంతో 2023 లో రాజీనామా చేయడం జరిగింది. దీనితో యూనియన్ పెద్దలు అల్లం నారాయణ, మారుతి సాగర్, గాదం రమేష్ లు నచ్చచెప్పి వారి సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ల సహకారంతో ఇబ్రహీంపట్నంలో ప్రతి రిపోర్టర్ కి ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగింది. అంతేకాకుండా రంగారెడ్డి జిల్లాలో ఎక్కడా లేని విధంగా 98 శాతం అక్రిడేషన్లు ఇబ్రహీంపట్నం నుండి తీసుకోవడం జరిగింది.

**కరోనా ఆపద్బాంధవుడు, ఇబ్రహీంపట్నం జర్నలిస్టుల ఆప్తుడు.**

కరోనా మహమ్మారి 2020 మార్చ్ నుండి లాక్ డౌన్ వల్ల జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి జర్నలిస్టుల కష్టాలను సత్యనారాయణ నేరుగా దాతల సహాయంతో నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. 2022లో రెండవ విడత కరోనా లాక్ డౌన్ సమయంలో ఆర్ఎస్ఎస్ సేవ భారతి సహకారంతో జర్నలిస్టుల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. కరోనా కారణంగా చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయంని అందించడంతోపాటు ప్రభుత్వం తరపున వచ్చే తాత్కాలిక సహాయం దగ్గరుండి అందించడం జరిగింది. ఇబ్రహీంపట్నం సర్వే నెంబరు 300 లో, వినోబానగర్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ చేసిన సాంకేతికత సమస్య వల్ల రిజిస్ట్రేషన్ కాలేదు, జర్నలిస్టులు అందరూ సహకరిస్తే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ద్వారా లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారం కాకపోతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టియుడబ్ల్యూజే (హెచ్ 123) ఆస్కానీ మారుతి సాగర్, జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మిగతా జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రభుత్వాన్ని కోరారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





**-మహిళా హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం.**

**-కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపు.**

**అక్షర విజేత ఖమ్మం:**

మనువాద భావజాలానికి వ్యతిరేకంగా మహిళ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక 57వ డివిజన్ లోని జర్నలిస్టు కాలనీలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు నందిపాటి పావని అధ్యక్షతన జరిగిన సభలో మనోహర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళలకు, దళితులకు కల్పించిన హక్కులను పాలక ప్రభుత్వాలు సరిగ్గా అమలు చేయకపోవడంతో నేటికీ మహిళలపైన, దళితులపైన దాడులు, హత్యలు, అత్యాచారాలు విపరీతంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. మహిళల స్వేచ్ఛ కోసం ఎంతో మంది వీరనారీమణులు పోరాటాలు చేయగా




అరకొరగా వచ్చిన హక్కులను కూడా నేటి మనువాద పాలకులు కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ఐక్యంగా కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నకరికంటి చిరంజీవి, ఐద్వా టూ టౌన్ కార్యదర్శి నకరికంటి కుమారి, నాయకులు ఎస్ కె బీబీ, గుడ్ల మంగ, మర్రి శ్రీదేవి, దోనేపల్లి నాగమణి, పడిశాల కృష్ణ కుమారి, మందుల మంగ, నిర్మల థెరిస్సా, ఉషారాణి, గుజ్జునూరి సతీష్, స్వప్న, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.






# దేశంలో'మనువు' 'మార్కెట్ 'కలసి ప్రజల్ని పీడిస్తున్నాయి









## -ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న, రవన్న వర్ధతి సభలో వక్తలు.

అక్షర విజేత ఖమ్మం :

దేశంలో ప్రజల్ని 'మనువు' ,'మార్కెట్ 'అనే కవల పిల్లలు కలిసి దోపిడి గురి చేస్తున్నాయని ఈ దోపిడి పీడనల కు వ్యతిరేకంగా అశేషప్రజానికం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ(9)వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని. పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని ఆయన అన్నారు. నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శతకోటీస్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం విద్యుత్తు సాగునీరు తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందనఅన్నారు. దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచంద్ర మాట్లాడుతూ రవన్న అతివాద అవకాశవాద లకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంద కోసం విప్లవద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని ఆయన అన్నారు..మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు.ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు..మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్య లు అధ్యక్షత వహించగా నాయకులు గుమ్మడి నరసయ్య కే రమా గోకినపల్లి వెంకటేశ్వర్లు ముద్ద బిక్షం చంద్ర అరుణ రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించగా పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న ఆవుల వెంకటేశ్వర్లు సివైపుల్లయ్య జి రామయ్య రాజు కల్పన ఆవుల అశోక్,బ%శీ%దెల ఏ వెంకన్న కే అర్జున్ రావు మలి దు నాగేశ్వరరావు కమ్మ కోమటి నాగేశ్వరరావు కొల్లేటి నాగేశ్వరరావు లాల్మియా కే శ్రీను ఆజాద్ గంట శ్రీను ఝాన్సీ శిరోమణి మంగతాయి లలిత శోభ వెంకటేష్ రాకేష్ కే శ్రీను ఆర్ శివలింగం తదితరులు పాల్గొన్నారు







# పేదలకు రంజాన్ కిట్స్ వితరణ అభినందనీయం







## -మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

అక్షర విజేత ఖమ్మం:

పేద వర్గాలు కూడా ఇతరుల వలే రంజాన్ పర్వదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా విలువైన రంజాన్ కిట్స్ లను జవాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం అభినందనీయమని మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నూతన బస్టాండ్ ఎదురుగా ఉన్న మక్కా మసీదులో అవామే ఏ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరంలో అత్యధిక సంఖ్యలో ముస్లిం మైనార్టీలు పేదలు గా ఉన్నారని , వారిని రంజాన్ కిట్స్ ద్వారా ఆదుకోవడం మంచి ప్రయత్నం అన్నారు. తాను కూడా ఎల్లప్పుడూ.. ముస్లింల అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు. అల్లా సూచించిన విధంగా అందరూ రంజాన్ పర్వ దినోత్సవం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జవాద్ సేవలు బాగున్నాయని , వీరి ట్రస్ట్ కు తన అండదండలు ఉంటాయని. పేర్కొన్నారు. అవామె ఏ హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ హాఫిజ్ మహమ్మద్ జవ్వాద్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు రంజాన్ కిట్స్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దానధర్మాలు చేసే స్థాయి వ్యక్తులు ఈ రంజాన్ మాసంలో జకాత్తుల ద్వారా పేదల హక్కులను గుర్తించి , ఆ పేదలు కూడా రంజాన్ పర్వ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేలా చూడాలని సూచించారు. ఏ ఒక్కరూ కూడా ఆకలి దప్పులతో బాధపడకూడదు అని ఒకవేళ ఎవరైనా అలా బాధపడిన పక్షంలో ఆ పర్వ దినోత్సవం కు అర్థం లేదనే విషయం అందరికీ తెలిసిందే అని పేర్కొన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన కిట్స్ లలో బియ్యం ఉప్పు, పప్పు నూనె ఇతర సరుకులు మొత్తం 3500 రూపాయల విలువైన వని చెప్పారు. రంజాన్ మాసం ప్రారంభమైన అనంతరం ఈ కిట్స్ కార్యక్రమం మొదటి దఫలో ఒక భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్ , బి ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు , స్థానిక కార్పొరేటర్ డి .వెంకటేశ్వర్లు , ఇతర కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం ఎన్ . కోటి , సుడ మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ , మక్కా మసీదు అధ్యక్షుడు అలీ ఖాన్ , మసీదు ఇమామ్ హాఫిజ్ సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్లలో ఘనంగా వెదిరే పాపిరెడ్డి 20వ వర్ధంతి వేడుకలు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం

బడుగుల జీవితాల్లో వెలుగులు నింపి తమ విలువైన జీవితాలను త్యాగం చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మాజీ డిసిసి ఉపాధ్యక్షులు వేదిరే పాపిరెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, అధ్యక్ష కార్యదర్శులు భాషయ్య, రమేష్ ముదిరాజ్, ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,

మాజీ ఎంపిటిసి కావాలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుంకరి పాండరీనాథ్ గౌడ్, అనంగళ్ల యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి బుగ్గరాములు ముదిరాజ్, చీమల జంగయ్య, గుడిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, రావుల నాగరాజు, మంచాల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ కురుమ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, తాడురి రంగారెడ్డి, వేధిరే మోహన్ రెడ్డి, దండు జైపాల్ రెడ్డి,సాతిరి మాణిక్యం, దండు శశిపాల్ రెడ్డి, చిందం ఐలయ్య, మంకు ప్రవీణ్, చెన్నమౌని శంకర్, భాస్కర్ రైనా ముదిరాజ్, పండల శ్రీనివాస్, చీరాల జంగయ్య, యూత్ కాంగ్రెస్ యువ నాయకులు నూకం రాయుడు ముదిరాజ్,చిందం శ్రీకాంత్, పంబాల శ్రవణ్ కుమార్, అడేపు మధు, ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరమోని అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోనబోయినపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్....

అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి



దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం గొనబోయినపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గున్నమోని ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆంజనేయులు ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, రాఘవాచారి, మల్లయ్య, శ్రీను, వడ్త్యా బాలు తదితరులున్నారు.

# వినూత్న హాస్పిటల్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

## -వినూత్న హస్పటల్ వార్షికోత్సవ సంబరాలు



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

వినూత్న హాస్పిటల్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో వినూత్న హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు వార్షికోత్సవ సూర్యాపేట పట్టణంలో వినూత్న గ్యాస్, న్యూరో హాస్పిటల్ రావడం పేద ప్రజలకు ఎంతో అదృష్టమని అన్నారు. ఒక పేషంటు కు సీరియస్ అయిన సందర్భంగా ఒక కార్పొరేట్ హాస్పిటల్ కి పంపిస్తే అందులో లక్షల కొద్ది డబ్బులు ఖర్చు అవుతున్నాయని అందుకు అనుగుణంగా సూర్యాపేట పట్నంలో తక్కువ ఖర్చుతో వినూత్న హాస్పటల్ లో ప్రజలకు వైద్యం అందిస్తున్నారని అన్నారు. డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్లు మంచి యూనివర్సిటీలో చదివి మంచి పేరు తెచ్చుకున్న వైద్యులని అన్నారు. అలాంటి వైద్యుల పర్యవేక్షణలో ప్రతి ఒక్క పేషెంట్ కు ట్రీట్మెంట్ అందిస్తున్న మేనేజ్మెంట్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నెలలో నాలుగు రోజులు పేదవాళ్లకు ఉపయోగపడే విధంగా ఉచిత క్యాంపులను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ అమూల్య, మేనేజ్మెంట్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరీదు మాధవికి ఘన నివాళి.

## - నివాళులర్పించిన తెదేపా నాయకులు.

అక్షర విజేత బోనకల్ :



మండల పరిధిలోని అల్ల పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త మరీదు మాధవి ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మాధవి మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు.. నివాళులర్పించిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు బరకయ్య, గ్రామ కార్యదర్శి తాళ్లూరి కోటేశ్వరరావు, రైతు విభాగం బొమ్మగాని సాంబయ్య, తాళ్లూరి పిచ్చయ్య,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# నేటి నుండి సోలార్ విద్యుత్ లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రక్రియ

## -లబ్ధిదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించండి

విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్



అక్షర విజేత బోనకల్,:మండలంలోని 22గ్రామాల్లో గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులందరికీ ప్రభుత్వం సోలార్ విద్యుత్ అందించే క్రమంలో భాగంగా విద్యుత్ శాఖ బృందం సోమవారం నుంచి ప్రతి గ్రామంలోనూ లబ్ధిదారుల ఎంపికపై సర్వే నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ టి మనోహర్ తెలిపారు, లబ్ధిదారుల సర్వే ఎంపిక కార్యక్రమం ఆయా గ్రామాల్లో బుధవారం వరకు కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు,గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందికి లబ్ధిదారులు సహకరించి,తమ వివరాలతో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని మండల విద్యుత్ శాఖ ఏఈ తెలియజేశారు.

# పీర్జాదిగూడలో నూతనంగా ప్రారంభమైన వాఫిల్ హౌస్ షాపు

## -ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో బీ



మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో నూతనంగా ప్రారంభమైన వాఫిల్ హౌస్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై షాప్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. యువత ఔత్సాహంతో ముందుకు వచ్చి వ్యాపారరంగాన్ని అభివృద్ధి చేయడం చాలా ఆనందించదగిన విషయం. ఈ వాఫిల్ హౌస్ ప్రజలకు రుచికరమైన మరియు అధికమైన నాణ్యత కలిగిన సేవలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు.ఈ కార్యక్రమంలో వంగూరి పరమేష్,మహేశ్వరప్ప, ప్రభంజన్ యాజమాన్యం సభ్యులు,వంశీ, అశోక్,ఉపేందర్, రోషన్,కార్తీక్,వరుణ్,తేజ మరియు స్థానిక నాయకులు,పాల్గొన్నారు.

# ఆపదలో మిత్రునికి స్నేహ హస్తం



## -స్నేహంలోనే కాదు ఆర్థిక సాయం లో కూడా ఆదర్శంగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు

అక్షర విజేత/ మేడిపల్లి



వాసాలమర్రి జెడ్ పి హెచ్ ఎస్ 1992 బ్యాచ్ కి చెందిన ఎస్ఎస్సి పూర్వ విద్యార్థులలో కలకొండ వెంకటేష్ చారి అనే మిత్రునికి అనారోగ్య కారణాల వల్ల ఒక కాలు తొలగించారు..విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఏకమై ఏకాభిప్రాయంతో ఆపదలో ఉన్న మిత్రునికి క్షేమ సమాచారం తెలుసుకోవడమే కాకుండా ఆర్థిక సాయం చేయాలని ఉద్దేశంతో భువనగిరి లో నివసిస్తున్న వెంకటేష్ చారిని కలిసి 33,000 రూపాయలు అందించి వెంకటేష్ కు మరియు వారి ఫ్యామిలీ మెంబర్స్ కు మేము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది.వెంకటేష్ చారి మాట్లాడుతూ మీరు అందరు కూడా ఇలా నేను ఆపదలో ఉన్నప్పుడు నన్ను కలవడం నా క్షేమాన్ని తెలుసుకోవడమే కాకుండా నాకు ఆర్థిక సాయం అందించి మేమున్నామని భరోసా ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు..ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ తల్లి ఒడిలో చదువుకొని ఇప్పుడు ఎక్కడో సుదూర ప్రాంతాల్లో స్థిరపడి స్నేహం కోసం మర్చిపోకుండా అందరం కలిసి రావడం మేము బాధ్యతగా భావిస్తున్నామే తప్ప గొప్పతనం కోసం కాదని తెలిపారు.

# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం.







## -మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.

## -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడాని కి పలు రకాల పథకాలు ప్రవేశపెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటు న్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల లో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37% మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడ లేని విధంగా 21 వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డ్వాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతుందని, మహిళల మేధా శక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ, జిల్లా మంత్రి తొ పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు.అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్,డిడబ్ల్యూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భూమి కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రివర్యులు సీతక్క






అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి రామచంద్రాపురం,జంగాలపల్లి, కాసిందేవిపేట గ్రామాల లో వివిధ నీటి పారుదల కాలువల క్రింద భూమి కోల్పోయే రైతుల తో సమావేశం నిర్వ హించినారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తామని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని కోరినారు. రామప్ప, లక్నవరం లింక్ మెయిన్ కెనాల్ వలన జంగాలపల్లి, కాశిందేవిపేట రైతుల భూములకు సాగునీరు అందడంతో పాటు లక్నవరం జలాశయం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందు తుందని, రామచంద్రపురం ద్వారా వెళ్లే 1 ఆర్, 2 ఆర్ డిస్ట్రిబ్యూషన్ కాలువల క్రింద రామచంద్రపురం, మల్లంపల్లి గ్రామాలలో వ్యవసాయ భూములకు సాగు నీరు అందుతుందని తద్వారా మెరుగైన దిగుబడి వస్తుందని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని మంత్రి కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ అధికారులు,రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిందేవిపేట గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కాటేసినట్టు





## -మళ్లీ మిషన్ భగీరథ నీరు వృథాగా పారిన నీళ్లు

## -చిన్న గోదారిగా మారిన కాలేజీ మైదానం

## -నీటి వృథా పై పట్టణ వాసులు ఆగ్రహం

అక్షర విజేత, తాండూరు

పట్టించుకోనే అధికారులు కరువయ్యారు. మిషన్ భగీరథ పైప్లైన్ లీగ్ కావడం అధికారుల నిర్లక్ష్యం వల్ల జరుగుతుందని పట్టణ వాసుల ఆగ్రహం.తాండూరు పట్టణంలోని ప్రభుత్వ కాలేజీ మైదానంలో మళ్లీ మిషన్ భగీరథ నీళ్లు వృథాగా పారాయి. గత రెండు రోజుల క్రితం కాలేజీ మైదానంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు నుంచి నీళ్లు వృథాగా వెళ్లాయి. ట్యాంకు వద్ద పైపులైన్ లీకేజీ వల్ల గంటల పాటు నీళ్లు వృథాగా పారాయి. పట్టించుకోనే అధికారులు కరువయ్యారు. మిషన్ భగీరథ పైప్లైన్ లీగ్ కావడం అధికారుల నిర్లక్ష్యం వల్ల జరుగుతుందని పట్టణ ప్రజఆరోపణలు ఆదివారం మరోసారి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం చిన్నపాటి గోదారిగా మారింది. ఉదయం నుంచి సుమారు గంట పాటు మళ్లీ మిషన్ భగీరథ నీళ్లు వృథాగా పారాయి. నీటి ఎద్దడి తరుణంలో మళ్లీ తాగునీరు వృథాగా పోతుంది. అధికారుల నిర్లక్ష్యం కాటేసినట్టు కనిపిస్తుంది పట్టణ ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నాయి

# నిరుపేదలకు వరం ఇందిరమ్మ పథకం, ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు.







## -సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

## -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లోని గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్ట నున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఈ రోజు జిల్లాలో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించు కున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ, తహశీలదార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ బండారి కుమార్




అక్షరవిజేత ,వెంకటాపురం.నూగురు :

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లోని చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందున వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ ఏ ఎస్సై అక్బర్ భాష సహకారం తో సిఐ బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనియమని చలివేంద్రం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సిఐ బండరు కుమార్ అన్నారు. చలివేంద్రానికి ఏర్పాటుకు సహకరించిన ఏ ఎస్సై అక్బర్ బాషా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ పంజా శశి కుమార్ ఏ ఎస్సై అక్బర్ బాషా బాలసాని ఆశ్వపతి అన్వర్ సలీం ఖలీల్ పల్నాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# మనువ్ మార్కెట్ కలసి ప్రజల్ని పీడిస్తున్నాయి

## -ప్రజా పోరాటాల పెద్దన్న రవన్న

## - సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్

## రవన్న వర్ధంతి సభలో వక్తలు

అక్షర విజేత ఖమ్మం(అర్బన్) ఖమ్మం :



దేశంలో ప్రజల్ని మను వు,మార్కెట్ అనే కవల పిల్లలు కలిసి దోపిడికి గురి చేస్తున్నాయని,ఈ దోపిడి,పీడనల కు వ్యతిరేకంగా అశేష ప్రజానీకం పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు పూనుకోవాలని విద్యా పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా నాయకులు రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు.ఆదివారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రవన్న తొమ్మిదవ వర్ధంతి సభలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలను సంక్షేమ పథకాలకు అలవర్చి దేశ సంపదను లూటీ చేసేందుకు కార్పొరేట్ శక్తులకు పాలకులు సేవ చేస్తున్నారని.పేదలను మరింత హీనంగా మారుస్తూ సోమరిపోతులుగా చూస్తున్నారని అన్నారు.నిజ వేతనాలు తగ్గిపోయి ధరలు మండుతూన అనేక కోట్లాదిమంది కుటుంబాలు పేదరికంలో మారిపోతుంటే మరోపక్క కార్పొరేట్ వర్గాల శత కోటీశ్వర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని అన్నారు.ప్రజలకు కనీసం సౌకర్యాల కల్పన కూడా చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా,వైద్యం విద్యుత్తు,సాగునీరు,తాగునీరు సేవా రంగము సంక్షేమ పథకాలు ఇవన్నీ ప్రజలకు అందించాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని ఆయన అన్నారు.అనంతరం ప్రముఖ సంపాదకులు సతీష్ చందర్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడిదారీ వ్యవస్థ నియంత్రిస్తుందన్నారు.దేశంలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి చెందుతున్న ఈ క్రమంలో పెట్టుబడి మనువాదానికి జతకుదిరి మనవాద పాసిజం దేశంలో దూకుడుగా దూసుకొస్తుందన్నారు. మతం పేరిట అగ్ని రాజెస్తుందన్నారు. మతోన్మాదం జడలు విప్పి దేశ ప్రజలను కాల్చుకు తింటుందని దీనిని ప్రశ్నించేవారు లేకుండా చేస్తున్నారని అన్నారు.మనువాద చాందస భావాలకు వ్యతిరేకంగా సమిష్టి సమైక్య జీవనం కోసం రైతు కూలీలు ఉద్యమించాలని ఆయన కోరారు.సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ నాయకుడు కేజీ రామచందర్ మాట్లాడుతూ రవన్న అతివాద,అవకాశవాదలకు వ్యతిరేకంగా అంతర్గత పోరటం జరిపి సరైన ప్రజాపంథా కోసం విప్లవోద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన ఆంతరంగిక పోరాటాన్ని నడిపారని అన్నారు.రవన్న దృఢంగా ఈ పోరాటంలో నిలబడటం వల్లనే ప్రజా పందా మార్గం నిలబడిందని రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని రవన్న కాపాడుకొని నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపు తెచ్చారని అన్నారు. నిర్మాణ దక్షిత గల అంకితభావం నమ్మిన రాజకీయ విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకాడని అన్నారు. మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించేవారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడం కోసం ప్రజాపందా కృషి చేస్తుందని అన్నారు. మనువాదం మతోన్మాద పాసిస్తూ అత్యంత ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో కష్టజీవులు ప్రజలు సమైక్యవయంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించటమే కామ్రేడ్ రవి అన్నకు వారి ఆశ సాధనకు సరైన నిజమైన దారిలో మనువాద పాసింజర్ని ఓడించడమే ఏకైక మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కెచ్చల రంగయ్య,గుర్రం అచ్చయ్య లు అధ్యక్షత వహించగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమా,గోకినపల్లి వెంకటేశ్వర్లు, చంద్ర అరుణ,నాయకులు ముద్ద బిక్షం రవన్న ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ ప్రసంగించారు.సభ ప్రారంభానికి ముందు వందలాదిమంది పార్టీ కార్యకర్తలు పెవిలియన్ గ్రౌండ్ నుండి వైరా రోడ్ మీదు గా ఇల్లందు క్రాస్ రోడ్ నుండి ఎన్ ఎస్ టి రోడ్డు మీదుగా రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం అమరవీరుల స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, రవన్న ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కళాకారుల ఆటపాట సబికులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న, హన్మేశ్, ఎస్ ఎల్ పద్మ, ఆవుల వెంకటేశ్వర్లు,సివై.పుల్లయ్య,జి రామయ్య,మనోహర్ రాజు,కల్పన, ఆవుల అశోక్, బ%శీ%దెల. వెంకన్న కే అర్జున్ రావు, మలిదు నాగేశ్వరరావు, ఝాన్సీ శిరోమణి మంగతాయి, కమ్మ కోమటి నాగేశ్వరరావు, కొల్లేటి నాగేశ్వరరావు,ఆర్ శివలింగం లాల్మియా, కే శ్రీను, ఆజాద్, గంట శ్రీను, లలిత, శోభ,వెంకటేష్, రాకేష్,కే శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల బాగోగుల కోసం నిరంతర శ్రామికుడు కాసాని

## -రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



అక్షర విజేత ఖమ్మం(అర్బన్) ఖమ్మం :

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి కాసాని అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలోని సుజాతనగర్ లో ప్రజానాయకుడు, సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు.ఈ సభలో కొత్వాల మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ,వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్న అయిలయ్య అమరజీవి అని అన్నారు.తానూ నమ్మిన సిద్ధాంతం కోసం ఎల్లప్పుడూ పోరాటాలు చేసి ఆయన అమరుడు అయ్యాడని కొత్వాల అన్నారు.ఈ సందర్భంగా కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కాసాని చిత్రపటం వద్ద నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే హన్మంతరావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకులు వై.వెంకటేశ్వర్లు,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.

## -సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న

అక్షర విజేత:రఘునాథపల్లి :



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఆదివారం మండలంలోని బానాజీ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆది సాయన్న ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...... సంస్థగతంగా పార్టీ బలోపేతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అయన చెప్పడం జరిగింది. కార్మికులకు,కర్షకులకు ఏ కష్టం వచ్చినా సిపిఐ పార్టీ వారికి వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. అదేవిధంగా యాసంగి సీజన్లో వరి పంట వేసిన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో రైతులకు విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం పట్ల అయన మండిపడ్డారు.అధికారు లు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పండించిన పంటకు సరైన ధర లేక దళారుల వల్ల పొగాకు రైతులు నష్టపోతు న్నారని అయన వాపోయారు. పొగాకు రైతులకు మద్దతు ధర అందేలా అధికారులు చర్యలు తీసుకోని రైతులు నష్టపోకుండా చూడాలని అయన కోరడం జరిగింది.అనంతరం బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముప్పిడి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుగుల జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, శాడ ఎల్లయ్య,శాడ పార్వతమ్మ,కుమారస్వామి, నర్సయ్య,వెంకన్న, ఎల్లయ్య,చాట్ల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొ న్నారు.

## ఎన్ ఎస్ జుంబా ఫిట్నెస్ స్టూడియోలో ఘనంగా ఉమెన్స్ డే సెలబ్రేషన్స్

## -కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన ట్రైనర్ శివ అనిల్

## -జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలంటే ఫిజికల్ ఫిట్నెస్ ముఖ్యమన్న శివ అనిల్



అక్షర విజేత/ మేడిపల్లి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిలయన్స్ స్టోర్ పైన ఉన్న ఎన్ఎస్ జుంబా ఫిట్నెస్ స్టూడియోలో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ గ్రాండ్ గా నిర్వహించబడ్డాయి. ఉమెన్స్ డే సందర్భంగా ఫిట్నెస్ స్టూడియో నిర్వాహకుడు మరియు ట్రైనర్ శివ అనిల్ స్టూడియోలో ఉన్నటువంటి ట్రైనర్స్ తో క్యాట్ వాకింగ్ డాన్స్ గేమ్స్ మరియు మోటివేషనల్ స్పీచ్ చేయించారు ..ఫిట్నెస్ స్టూడియో కు వస్తున్న మహిళ ట్రైనర్స్‌లో వెయిట్ లాస్ అయిన వారికి గిఫ్ట్ కూడా ఇచ్చి ప్రోత్సహించారు..ఫిట్నెస్ స్టూడియో ట్రైనర్ మాస్టర్ అనిల్ మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో ప్రతి ఒక్కరికి ఫిట్నెస్ చాలా అవసరమని ఫిజికల్ ఫిట్ గా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చునని ప్రస్తుతం మహిళలకు ఫిట్నెస్ పట్ల అవగాహన పెరిగిందని నన్ను ఆదరిస్తున్నారని తెలిపారు..